సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 30 జనవరి 2024 : పేజీలు 10

## ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించేలాలని, వివిధ మండలాల తహసిల్దారులతో మాట్లాడుతూ తమరి పరిధిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం 35 ఆర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్,హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు ఎం. సూర్యప్రకాష్,టి. రవికుమార్ తోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్‌దే

**సికింద్రాబాద్ బూత్ స్థాయి నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధీమాను వ్యక్తం చేశారు. నామల గుండు బీఎస్ఆర్ గార్డెన్ లో సికింద్రాబాద్ ఇంచార్జ్, కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సికింద్రాబాద్ బూత్ స్థాయి నాయకుల సమావేశానికి బట్టి ముఖ్య అతిథిగా మాజరయ్యారు. ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలసి ఉండే ప్రాంతం సికింద్రాబాద్ అని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్యాయానికి గురైన విషయాన్ని గ్రహించి అందరినీ ఒప్పించి మిగతా 2లో

## వాటర్ బోర్డులో తిష్ట వేసిన అధికారులు

**పదేళ్ల నుండి ప్రభుత్వాలు మారినా మారని అధికారులు**



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: వాటర్బోర్డులో కొందరు అధికారులు తమ ఇష్టారాజ్యంగా ఏళ్ల తర బడి ఒకే సీట్లో పాతుకపోయారు. మేనేజర్, డీజీఎం, జీఎంగా పదోన్నతులు పొందినా సీటు కద ల కుండా పదిలం చేసుకుంటున్నారు. ఇలా ఒకరిద్దరు కాకుండా సుమారు 70మందికి పైగా ఒకే చో ట తిష్టవేశారు. దాదావు 15 ఏళ్లుగా ఒకే చోట పాతుకు పోవడంతో మిగతా 2లో

## ప్రభుత్వాలు మారినా అభివృద్ధి ఆగదు

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**



గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు మారినా అభివృాఎద్ధి ఆగదని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేసుకుం దామని ఎమ్మెల్యే కేపి వివేకానంద పేర్కొన్నారు. సోమవారం 125 గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కృాఎతజ్ఞత యాత్ర 16వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మిగతా 2లో

## త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం

**ఎమ్మెల్యే తలసాని**



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: త్వరలోనే గ్రేవ్ యార్డ్ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం అమీర్ పేట డివిజన్‌లోని గ్రేవ్ యార్డ్, సనత్ నగర్ డివిజన్‌లోని కైలాష్ నగర్‌లో నూతనంగా నిర్మించనున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంతాన్ని, టైప్ కాలనీలోని పార్క్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ముందుగా గ్రేవ్ యార్డ్‌ను సందర్శించి అభివృద్ధి పనుల కోసం 2 కోట్ల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ మిగతా 2లో

# సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్‌దే

**మొదటి పేజీ తరువాయి :** ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాదేనని అన్నారు. కానీ 10ఏళ్ల పాటు ఒక కుటుంబం కబంధ హస్తాలలో రాష్ట్రం దోపిడీకి గురైందని, ఎట్టకేలకు ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాహుల్ గాంధీ ఈ దేశం ముఖ్యమని, ప్రజాస్వామ్యం ముఖ్యమని పోరాటం చేస్తున్నాని వివరించారు. రాహుల్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువె ళ్లాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ప్రజలకు త్రాగునీటిని ఇచ్చిన ఘనత కాంగ్రె స్‌దే అని, కృష్ణానది, గోదావరి, మంజీర, గండిపేట నుండి నగరానికి నీటిని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రకరకాల విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తామే చేసినట్లు అబద్దాలు చెప్పుకోవడం తప్ప బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమి లేదని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పది లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, బీఆర్ఎస్ పార్టీకి వస్తే బీజేపీకి వేసినట్లే నన్న విషయం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా మొదటి నుండి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని వెల్లడించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆదం సంతోష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మనందరిపై ఉందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మనమంతా మరింత ఉత్సాహంగా పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, అనిల్‌కుమార్, కృష్ణ కుమార్ గౌడ్, అమర్నాథ్ గౌడ్, సందీప్ రాజ్, గంట రాజు, కిషోర్, సతీష్, మహీందర్, షకీల్, వహీద్, జామ ప్రభ, ఇందుమతి, ఎలిజబెత్ రాణి, శిల్పాచారి, చక్రం, హరి, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి :** పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను ఆయన అధికారులను ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన డిజైన్ ఫైనల్ చేయని కారణంగానే పనులు చేపట్టలేకపోయినట్లు వివరించారు. వెంటనే తలసాని శ్రీనివాస్ యాదవ్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి అభివృద్ధి పనులను చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే గ్రేవ్ యార్డ్ అభివృద్ధిలో మోడల్ కానున్నదని అన్నారు. సుమారు 14 ఎకరాల విస్తీర్ణం కలిగిన గ్రేవ్ యార్డ్‌లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా అభివృద్ధి, నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అభివృద్ధి పనుల కోసం 2 కోట్ల రూపాయలను మొదటి విడతలో మంజూరు చేసినట్లు వివరించారు.

**త్వరగా పనులు చేపట్టాలి..** సనత్‌నగర్ డివిజన్‌లోని కైలాష్ నగర్‌లో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రతిపాదిత స్థలాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా ఉన్న పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనం కోసం మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల కోసం 3.30 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. పనులు చేపట్టడంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాల గురించి ఆయన అధికారులను ఆరా తీశారు. కొన్ని సాంకేతిక కారణాల కారణంగానే పనులు చేపట్టలేకపోయినట్లు అధికారులు తెలిపారు. సమస్యలను పరిష్కరించి వీలైనంత త్వరగా పనులు చేపట్టేలా చూడాలని ఫోన్‌లో జిహెచ్ఎంసి కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా టైప్ పార్క్‌ను సందర్శించిన సందర్భంగా పార్క్‌కు గేట్‌ను ఏర్పాటు చేయాలని, నూతనంగా నిర్మించిన హాల్‌లో ఎలెక్ట్రికల్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, చిల్డ్రన్స్ క్రీడా పరికరాల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన త్వరితగతిన గేట్ ఏర్పాటుకు, పెండింగ్‌లో ఉన్న ఎలెక్ట్రికల్ పనులను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా చిల్డ్రన్స్ క్రీడా పరికరాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకోవాలని అన్నారు. పార్క్‌లో పాత్ వేల అభివృద్ధితో పాటు మరిన్ని మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డిసి జగన్, డిఇ మోహన్, వాటర్ వర్క్స్ జిఎం హరి శంకర్, ఎలెక్ట్రికల్ డిఇ అమర్నాథ్, బిఆర్ఎస్ నాయకులు కొలను బాల్ రెడ్డి, సంతోష్, అశోక్ యాదవ్, శేఖర్, సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రాజేష్, బాల్ రాజ్, గులాబ్ సింగ్, హరి సింగ్, లక్ష్మి, లలితా, సరితా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గ వాటికలో 'అత్యాధునిక మార్చురీ' ప్రారంభం



సికింద్రాబాద్ , మేజర్ న్యూస్: తిరుమలగిరిలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న పర్యావరణ అనుకూల శ్మశాన వాటికలో అత్యాధునిక మార్చురీని ఎంసీఈఎంఈ కమాండెంట్, లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిదానా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్గ వాటిక వ్యవస్థాపక ట్రస్టీ,అధ్యక్షులు సురేందర్ పాల్ సింగ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మూడు మాన్యువల్ చితిల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వాటిలో ఒకటి మహా ప్రస్థానం వద్ద ఉన్న దానితో సమానంగానూ పెద్దదిగానూ ఉంటుందన్నారు. అదనంగా ఈసీజీ, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, సీబీసీ, హెచ్ బీ ఏ1సీ, ఛాతీ ఎక్స్-రేలు వంటి ఖర్చుతో కూడుకున్న ఆరోగ్య పరీక్షలు అందించే ఎనీ టైమ్ క్లినిక్ (ఏటీసీ)ని ప్రారంభించేందుకు కూడా ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. ఈ ఏటీసీలో మార్కెట్ ధరలో 10 నుంచి 20 శాతం మాత్రమే చార్జ్ చేయనున్నామన్నారు. మార్చురీ ఖర్చు సుమారు 20 లక్షలు, పరికరాలు, సివిల్ పనులకు ట్రస్టీ రామ్ గోయల్, జనరేటర్ బ్యాకప్ కోసం ట్రస్టీ జేసీ జోధాని, సీసీటీవీ కోసం ట్రస్టీ జయంత్ జైన్ ఉదారంగా విరాళాలు అందించారని తెలిపారు. పర్యావరణ అనుకూ లంగా ఉండాలన్న ఉద్దేశంతో దశాబ్ద కాలంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ గ్రీన్ హెవెన్ పర్యావరణ అనుకూల విధానాలు, పరిశుభ్రత, విస్తారమైన పార్కింగ్ స్థలం, ఆధ్యాత్మిక వేద అభ్యాసాలకు కట్టుబడి ఉండటం వల్ల పర్యావరణ స్పృహ కలిగిన స్టీవార్డ్ స్వర్గ వాటిక ఖ్యాతిని పటిష్టం చేసిందన్నారు. ఈ స్వర్గ వాటికలో దహన సంస్కారాల కోసం గోకాష్ట (గోమాయొ తయారు చేసిన లకడి గోబర్ ఆఫ్ దేశీ జాతి ఆవు/ఎద్దు)ను ఉపయోగించడంతో పర్యావరణ మైలురాయిని సాధించిందన్నారు. ఈ పద్ధతి సంప్రదాయ కలపతో పోలిస్తే అత్యుత్తమ బర్నింగ్ కెపాసిటీతో గోబార్ లాగ్లను ఉపయోగిస్తుందని తెలిపారు. ఇది పశువుల మేతకు సపోర్ట్ గా ఉంటుందన్నారు. రోజులో 40 గోమాష్ల వరకు ప్రయోజనం పొందుతుం దన్నారు. ఆధునిక ఎల్ పీ జీ, గ్యాసిఫైడ్ ఫర్నేసులు, సహజ పైర్ల కోసం కాస్ట్ ఇనుప ఉక్కు నిర్మాణంతో ఇటీవల ప్రవేశపెట్టబడ్డాయన్నారు. ఫలితంగా కలప వినియోగం 25 శాతం తగ్గిందన్నారు. ఇది పర్యావరణ అనుకూల నిబద్ధతను బలోపేతం చేసిందన్నారు. రెండు కొత్త ఏసీ హియర్స్ వ్యాన్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఒక నెల వరకు బూడిదను భద్రపరచడానికి లాకర్లతో పాటు బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందిస్తుందని తెలిపారు. దహన సంస్కారాల కోసం గోకాష్టను స్వీకరించడంతో వంద శాతం హరిత పద్ధతులకు మారినట్టు అయిందన్నారు. స్వర్గ వాటిక నేత్రదానం కోసం ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్తో సహకారం ఉందన్నారు. ఈ దాతలకు ఉచిత దహన సంస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. ఎవరూ క్లెయిమ్ చేయని మృతదేహాలకు ఉచితంగా దహన సంస్కారాలు అందిస్తున్నామని తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు 50 శాతం తగ్గింపును అందిస్తున్నామని చెప్పారు. అంత్యక్రియల కోసం పూజా మందిరాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ప్రభుత్వాలు మారినా అభివృద్ధి ఆగదు



**మొదటి పేజీ తరువాయి :**

మంచి చేసే నాయకుడికే మా ఓటు అంటూ 85,576 ఓట్ల మెజార్టీతో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకే ఈ కృతజ్ఞత యాత్ర నిర్వహిస్తున్నానని అన్నారు. నన్ను మీ ప్రతినిధిగా భావించి భారీ మెజార్టీతో ముచ్చటగా మూడవసారి అసెంబ్లీకి పంపిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్, ఇబ్రహీం, ఆంజనేయులు, మూసాఖాన్, మురళి, శ్రీనివాస్, ప్రసాద్, చిన్న చౌదరి, మహేష్, నారాయణ, బతుకమ్మ బండ కాలనీ వాసులు చెట్ల వెంకటేష్, మంజుల, గొలుసుల యాదగిరి, మల్లేష్, శివప్ప, చందన, అనిత తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ బోర్డులో తిష్ట వేసిన అధికారులు

**మొదటి పేజీ తరువాయి :** వారు ఆడింది ఆట..పాడింది పాటలా మారింది. గత ప్రభుత్వం లోని కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల ఆశీస్సులతో ఈ అధికారులు వాటర్బోర్డును తమ సామ్రాజ్యంగా మార్చుకున్నారు. వారిపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా రాజకీయ ఒత్తిళ్లతో అప్పటి ఉన్నతాధికారులు కూడా చర్యలకు దిగింది లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇకనైనా వాటర్బోర్డును ప్రక్షాళన చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఒకేచోట తిష్టేసిన ఉద్యోగులను కదిలించాలంటూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంతడ్డికి జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్ (జేఈఏ) ఇప్పటికే విన్నవించినట్లు సమాచారం. ఐతే ఈ వాటర్బోర్డు పరిధిలో 25కు పైగా వివిధ రకాల డివిజన్ల వరకు ఉండగా, ఇందులో పలు విభాగాలలో కొంతమంది అధికారులు కొన్నేళ్లుగా ఇక్కడే పాతుకు పోయారని, బదిలీలు లేకపోవడంతో వారు తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నట్లు వార్తలు వచ్చినా వారికి గత ప్రభుత్వంలోని ఎమ్మెల్యేల అండదండలు పుష్కలంగా ఉండడంతో డీజీఎంలు, జీఎంలు, సీజీఎంలుగా ఆయా ప్రాంతాల్లో పదేళ్లకు పైగా పాతుకుపోయిన అధికారులు తిష్టవేసుకుని కూర్చున్నారు. ఇప్పుడు కూడా అదే ఎం ఎల్ ఎ లు ఉండడంతో తమను ప్రశ్నించే వారు ఎవరు అన్నట్లు వారి పరిస్థితి ఉందంటున్నారు ప్రజానీకం. ఈ అధికారులు ప్రజల తాగునీటి, మురుగునీటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయకుండా తమ వారి పనులకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అంతేగాకుండా ఆయా డివిజన్లలో మురుగు, తాగునీటి నిర్వహణ పనులు బినామీ పేర్లతో వారే దక్కించుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఈ పరిస్థితి మారాలని గత పదేళ్ల నుండి తిష్ట వేసుకుని కూర్చున్న అధికారులను సాగనంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నాంపల్లిలో కేంద్ర మంత్రి పర్యటన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సోమవారం నాంపల్లి నియోజకవర్గంలోని కట్టా మైసమ్మ దేవాలయం, కోమటికుంట,మల్లేపల్లి హుడా కాలనీ,సూరజ్ గార్డెన్,ఉషోదయా కాలనీ, గుడిమల్కాపూర్,ఎస్.బి.ఐ. కాలనీ హాల్,శారదానగర్ కాలనీ,అహ్మద్‌నగర్,నెహ్రూనగర్,అంబేద్కర్ కమ్యూనిటీహాల్, ,దోభిఘాట్,మాసబ్‌ట్యాంక్ ప్రాంతాల్లో ఆయన పర్యటించి,స్థానికులు ఏదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్. గౌతంరావు,నాంపల్లి నియోజకవర్గం బి.జె.పి. కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్, బి.జె.పి. నగర సీనియర్ నాయకుడు రాహుల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో పవర్ బోర్,తాగునీటి పైప్‌లైన్,ఫుట్‌పాత్,సివరేజీ పనులను ప్రారంభించారు.

## ఆయన్ టెక్ ఏఐ ఆధారిత సేవలు అద్భుతం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆయన్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ , హైదరాబాద్లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. గతంలో గోల్స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్గా పిలువబడేది, బిజినెస్ ఇంటెలిజెన్స్ అనలిటిక్స్ సేవల రంగాన్ని దాని అత్యాధునిక ఏ 1ఆధారిత సొల్యూషన్ల ద్వారా మార్చడానికి స్థానం కల్పించింది. రీబ్రాండింగ్ సంవత్సరాల తరబడి చెప్పుకోదగ్గ వృద్ధి సాంకేతిక ఆవిష్కరణలను అనుసరిస్తుంది, ఇది రోకిట్ యొక్క ఇటీవలి ఆవిష్కరణ – ఇది గ్లోబల్ స్కేల్లో జీరో–ఎమిషన్ ఫ్లీట్ల కోసం రూపొందించబడిన ఏ వన్ – పవర్డ్ సాస్ ఉత్పత్తి ప్లాట్ఫారమ్ ద్వారా గుర్తించబడింది. ఇంతకు ముందు ఫుల్–స్టాక్ బి, డేటా అనలిటిక్స్ ఐ టి సర్వీసెస్ కన్సల్టింగ్, గోల్స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్లో నైపుణ్యం కలిగిన గోల్స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇప్పుడు బి ఐ డేటా అనలిటిక్స్ సర్వీసెస్ సెక్టార్ను పునర్నిర్మించాలనే కొత్త దృష్టితో ఆయన్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందింది. బహుళ వ్యూహాత్మక సేవలలో సాంకేతికతను విప్లవాత్మకంగా మార్చడంలో భాగంగా, డేటా ప్లానింగ్ను మెరుగుపరచడం, ఖర్చులను తగ్గించడం క్లయింట్ల కోసం సమయం–విలువను గణనీయంగా తగ్గించడానికి బి ఐ స్వీకరణను వేగవంతం చేయడం వంటి వాటిల్లో ఏ టి ఎస్ సెట్ చేయ బడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవన్ చావలి, మేనేజింగ్ డైరెక్టర్, ఏటీఎస్, ఇలా అన్నారు, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, బిజినెస్ ఇంటెలిజెన్స్, అప్లికేషన్లు ప్లాట్ఫారమ్లను రూపొందించడం, పర్యవేక్షించడం ఆప్టిమైజ్ చేయడంలో మా సామర్థ్యాలతో పాటు, ప్రభావవంతమైన అంతర్దృష్టులను పొందేందుకు డేటాను సజావుగా ఏకీకృతం చేయడం.

# తెలంగాణ మన పరిమాణంలోని దేశాలతో పోటీపడుతోంది



హైదరాబాద్, మేజర్న్యూస్: నార్డిక్స్, ఎస్టోనియా మరియు పశ్చిమ యూరప్లకు చెందిన 12 మంది సభ్యుల ప్రతినిధులతో టి హబ్లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్లో తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలపై రౌండు టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. 12 మంది సభ్యుల ప్రతినిధి బృందంలోని ప్రముఖులలో కొందరు జెఎబి హోల్డింగ్స్ (పీట్స్ కాఫీ, క్రిస్పీ క్రీమ్, ప్రెట్ వంటి అన్ని పెద్ద కాఫీ బ్రాండ్లను కలిగి ఉన్నారు), వైట్స్టోన్ క్యాపిటల్, మెటాప్లానెట్ హోల్డింగ్ (స్కైప్ వ్యవస్థాపకుడు), నార్వే నుండి బ్జెల్లా ఇన్వెస్ట్మెంట్స్. ఈ 4 ఫ్యామిలీ ఆఫీసెస్ల సంయుక్త హోల్డింగ్ల నిర్వహణలో ఉన్న ఆస్తులలో ఎస్100బి కంటే ఎక్కువగా ఉన్నాయి. రౌండ్ టేబుల్ తెలంగాణ ప్రభుత్వ చొరవ, ఇది నార్ ఇన్ఫ్రా ప్రై. లిమిటెడ్, ప్రసాద్ వంగా, సీఈఓ, యాంథిల్ వెంచర్ వ్యవస్థాపకుడు, సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించబడింది. యాంట్హిల్ వెంచర్స్ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్కు ఆహ్వానించింది, పార్వతి రెడ్డి ప్రభుత్వాన్ని భాగస్వామ్యం చేయడానికి, తెలంగాణను పెట్టుబడి సామర్థ్య రాష్ట్రంగా ప్రదర్శించడానికి అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. స్వతహాగా ఒక పారిశ్రామికవేత్త కావడం, రాష్ట్రంలోనే ఎక్కువ పని చేయడం, ఇక్కడ వ్యాపార నిర్వహణ సౌలభ్యం, అందుబాటులో ఉన్న నైపుణ్యం కలిగిన వర్క్ఫోర్స్, మౌలిక సదుపాయాలు, భద్రత మరియు జీవించగలగడం వంటివన్నీ హైదరాబాద్ మరియు తెలంగాణను గొప్ప ప్రదేశంగా మార్చడానికి ఉపయోగపడుతుందని ఆమె అర్థం చేసుకుంది. వ్యాపారం చేయడానికి అవకాశాలు మరియు పెట్టుబడులకు తెలంగాణను ఉత్తమ గమ్యస్థానంగా ప్రదర్శించడానికి ఆమె తన బాధ్యతను తీసుకుంది.

మన వినూత్న దృక్పథం, వ్యవస్థాపకతపై దృఢమైన దృష్టి కారణంగా

### ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు

తెలంగాణ ప్రభుత్వం ఇతర నగరాల కంటే హైదరాబాద్కు రావాలని ప్రతినిధి బృందాన్ని ఒప్పించిందని ప్యానల్ స్పీకర్లలో ఒకరైన ఎన్.పార్వతి రెడ్డి అన్నారు. ఇన్ఫ్రా ప్రైవేట్లో సహ వ్యవస్థాపకురాలు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భారతదేశంలో మౌలిక సదుపాయాల రంగంలో ఒక పరిశ్రమలో అగ్రగామి ఆమె. డి. శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం ఐటీ శాఖ మంత్రి; . పార్వతి రెడ్డి, ఫిక్ ఫ్లోయంగ్ లీడర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ హైదరాబాద్ నుండి ఫ్యామిలీ బిజినెస్ ఐఎస్బి యొక్క పూర్వ విద్యార్థులు, యొక్క శ్రీనివాసరావు మహంకాళి, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ఐటిఇ, సి జయేష్ రంజన్; ఫ్యామిలీ ఆఫీస్ అలయన్స్ వ్యవస్థాపకుడు ఫిలిప్ వాన్ వుల్ఫెన్ ఆంథిల్ వెంచర్ సీఈఓ వ్యవస్థాపకుడు ప్రసాద్ వంగా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.శ్రీధర్బాబు మాట్లాడుతూ మానవ మూలధనం, మౌలిక సదుపాయాలు, చురుకైన ప్రభుత్వం, వ్యాపారాన్ని సులభతరం చేయడంలో తెలంగాణ అత్యంత పిన్న రాష్ట్రమైనప్పటికీ , అత్యుత్తమ రాష్ట్రమని అన్నారు. రాష్ట్రం భారతదేశంలోని సోదర రాష్ట్రాలతో మాత్రమే పోటీపడదు, మన పరిమాణంలోని దేశాలతో కూడా పోటీ పడుతోంది. దయచేసి ముందుకు వచ్చి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి. మీ వ్యవహారాల్లో మీకు ప్రభుత్వ జోక్యం తక్కువ. తెలంగాణ రాష్ట్రానికి గతేడాది రూ. 20 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటికే రూ. 40,000 కోట్ల పెట్టుబడులపై అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాం అని ఆయన తెలిపారు.

టెక్ కంపెనీలు హైదరాబాద్, తెలంగాణలను ఎందుకు ఇష్టపడతాయని జయేష్ రంజన్ ప్రశ్నించారు. దానికి కారణం టాలెంట్ పూల్. నేను ఇలా చెప్పినప్పుడు, ఇతర నగరాల్లో లేదని దీని అర్థం కాదు. మేము బెంగుళూరు, చెన్నై, పూణే, గుర్గావ్ వంటి నగరాలతో పోటీపడుతున్నాము. ఈ నగరాలతో పోల్చినప్పుడు, మా టాలెంట్ పూల్ మరింత ఉత్పాదకత, పని–మనస్సు మరియు వారి బట్వాడాకు అనుగుణంగా జీవించింది. కోవిడ్ సమయంలో ఇది మళ్లీ రుజువైంది. వారు మరింత బాధ్యతాయుతమైన వర్క్ఫోర్స్గా నిరూపించబడ్డారు. దీన్ని పలువురు సీఈవోలు గమనించి మాకు చెప్పారు. ఇక్కడి శ్రామిక శక్తి సవాళ్లను స్వీకరిస్తుంది. ఆ సవాళ్లకు అనుగుణంగా జీవిస్తుంది. బెంగళూరుతో పోలిస్తే హైదరాబాద్లో అట్రిషన్ రేటు 6–7% తక్కువగా ఉంది. ప్రతిభ గల సిబ్బందిని నియమించుకోవడానికి అయ్యే ఖర్చు 15% తక్కువగా ఉంది.

**IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR**
O.S. No.34 of 2024
Between:
Smt. BandariDhanamma and others ...Plaintiffs
AND
All concerned ...Defendants
To,
All Concerned,
Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Late BandariRamulu S/o. Agaiah, who died on 10-08-2022 in respect of Suit Schedule Property and the same has been posted on 16-02-2024. If any person(s) having any objection or claims, they may appear on 16-02-2024at 10:30 AM, either in person or through advocate, Otherwise the matter will be decided basing the documents available on record.
SCHEDULE PROPERTY
All that the open land bearing Plot No. 78, admeasuring 283 Sq.Yds, in Survey No. 138, Anazpur Village, HayathnagarMdl (presently Abdullapurmet Mandal), Ranga Reddy District, and bounded by : North : Plot No. 79, South: 60' ft wide road, East : 33' ft wide raod, West: Plot No. 77
\\ By order of the court \\
Sd/- M/s. **BonkuriNaresh**
Off : 3-13-442, Bharathnagar,
Road No. 7, L.B.Nagar,
Ranga Reddy District
Cell : 9959230321

# సినీ టెలీ కళాకార్ నూతన సంస్థ ఆవిర్భావం




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సినీటెలీ కళాకార్ సేవాసంస్థ ఆవిర్భ వించింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి కార్యక్రమం జరి గింది. త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రతిభావంతులైన యువత ను ప్రోత్సహించడమే ఈ సంస్థ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. రేఖాశ్రీ,(అధ్యక్షురాలు),ఫహీం సర్కార్(ఉపాధ్యక్షులు),బి. ఉదయ్కుమార్ (కోశాధికారి), వసుద్దీన్ (కల్చరల్సెక్రటరీ)గా ఎన్నికయ్యారు. నరేందర్(ముంబై) జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో పాటలపోటీ నిర్వహించి బహుమతులను ప్రదానం చేసారు.



చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి సోమవారం కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో వారి నివాసంలో కొమురవెల్లి మల్లన్న దేవాలయం నూతన చైర్మన్ లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి, టిఆర్ఎస్ నాయకులు కనుక రాజు గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి ,శ్రీకాంత్ యాదవ్, ప్రభు తన్నీరు వెంకటేష్ రామ్ రెడ్డి, పరశురామ్ గౌడ్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. కాప్రా,మేజర్ న్యూస్:

## డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాఖుత్ పుర నియోజకవర్గ పరిధిలోని తలాబ్ చంచలం డివిజన్లోని భవాని నగర్ రోడ్ నెంబర్ 3,4, మరియు పోస్ట్ ఆఫీస్ లో జరుగుతున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులను స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తలబ్ చంచలం డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు దాదాపు 29లక్షలకు వ్యయంతో నిర్మాణం జరుగుతుంది. అలాగే రాబోయే రోజుల్లో ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఒకటొకటిగా నియోజకవర్గాల సమస్యలను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నియోజకవర్గంలో లేదా డివిజన్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలబ్ చంచలం డివిజన్ కార్పొరేటర్ సమీనా ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Union Bank of India
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
నంద్యాల రోడ్డు శాఖ, కర్నూలు జిల్లా, ఫోన్ నెం.:08518 289544
email: bm1243@unionbankofindia.com

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)
దిగువ వారికి తేది: 12.01.2024
రుణగ్రస్తుడు: శ్రీ పట్టపర్ల శశికిరణ్ గౌడ్ తండ్రి పేరు: పి.క్రిష్ణయ్య గౌడ్,
చిరునామా 1: విల్లా నెం.128, ప్లాట్ నెం. 128, రిచ్మండ్ విల్లాస్, సన్సిటి రోడ్డు, హైదర్గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణా – 500048. &
చిరునామా 2: నివాసం: ఇ.నెం. 304–3, బ్లిక్ సిలికాన్ రిడ్జ్ అపార్ట్మెంట్స్, హైదర్గూడ, అత్తాపూర్, రాజేంద్రనగర్, తెలంగాణా – 500048.
కో–ఆబ్లిగెంట్: శ్రీమతి పట్టపర్ల కవిత ఎస్ కె గౌడ్ భర్త పేరు: పి శశికిరణ్ గౌడ్,
చిరునామా 1: విల్లా నెం.128, ప్లాట్ నెం. 128, రిచ్మండ్ విల్లాస్, సన్సిటి రోడ్డు, హైదర్గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణా – 500048. &
చిరునామా 2: నివాసం: ఇ.నెం. 304–3, బ్లిక్ సిలికాన్ రిడ్జ్ అపార్ట్మెంట్స్, హైదర్గూడ, అత్తాపూర్, రాజేంద్రనగర్, తెలంగాణా – 500048.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్కు బకాయి పడిన మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ పి.శశికిరణ్ గౌడ్కి చెందిన ఆస్తి అమ్మకం.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నంద్యాల రోడ్డు శాఖ (12431) సెక్యూర్డ్ క్రెడిటార్ వారు నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద 07–04–2021 తేదీ గల డిమాండ్ నోటీస్ జారీ చేశారు. నిర్దేశించిన కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి 05–08–2021న స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, బ్యాంక్కు బకాయి పడిన మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన ఈనోటీస్ అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్లైన్ ఇ–వేలం విధానం ద్వారా బహిరంగ ఇ–వేలం నిర్వహించుట ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించేందుకు మాకు తప్పని సరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో పాటు ఇ–వేలం తేది, సమయం మరియు ఇ–వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.
అందువలన, అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ లోగా బ్యాంక్కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, బ్యాంక్కు అయిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు చెల్లిస్తే చట్టంలోని సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొన వచ్చును.
ఆస్తి షెడ్యూలు: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో కర్నూలు జిల్లా దిన్నెదేవరపాడు గ్రామ పంచాయితి, ఎన్హెచ్ 7 (ఎన్హెచ్ 44) ప్రక్కన ఉన్న, దిన్నె దేవరపాడు గ్రామ సర్వే నెం. 132/1లో మొత్తం విస్తీర్ణం ఎ. 1.85 సెంట్లలో ప్లింత్ ఏరియా 90,000.0 చ.అ.లో నిర్మించిన అస్సెస్మెంట్ నెం. 1442, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ కలిగి, డి.నెం.5–3–5 కలిగిన శ్రీ పి.శశికిరణ్ గౌడ్కి చెందిన భవనం యావత్తు. హద్దులు: తూర్పు : సర్వే నెం. 130/1 లో 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: సర్వే నెం. 130లోని అటవీ ప్రాంతం, ఉత్తరం: అదే సర్వే నెం.లోని ఎగ్జిక్యూటాంట్ భూమి, దక్షిణం: అదే సర్వే నెం.లోని ఎగ్జిక్యూటాంట్ భూమి.
ప్రదేశం: కర్నూలు అధీకృత అధికారి,
తేది: 12-01-2024 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మూడోసారి మోడీయే ప్రధాని

● ప్రతి హిందువు బిజెపికే ఓటేస్తారు ●బిజెపితోనే ప్రజలకు న్యాయం ● ఓటు బ్యాంకు రాజకీయాలు కాంగ్రెస్‌వి ● కుటుంబ రాజకీయాలు బిఆర్‌ఎస్‌వి ● తెలంగాణ తెచ్చామని టిఆర్‌ఎస్ ● తెలంగాణ ఇచ్చామని కాంగ్రెస్ ● బిజెపి మద్దతు ఇస్తేనేగదా తెలంగాణ వచ్చింది ●దేశం కోసం ధర్మం కోసం బిజెపి ● ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడు మోడీ ● తెలంగాణ రాష్ట్రంలో పది ఎంపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుంది ● బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విభిన్న రాజకీయాలు చోటుచేసుకున్నాయని అందులో మొన్నటి వరకు పరిపాలించిన భారత రాష్ట్ర సమితి ఒకటైతే తెలంగాణ ఇచ్చినామని చెప్పుకునే పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజల దైనందిన జీవితాల గురించి ఆలోచించకుండా తెలంగాణలో రాజకీయాలు కొనసాగుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తెచ్చామని టిఆర్‌ఎస్, తెలంగాణ ఇచ్చామని కాంగ్రెస్ ప్రజలను మభ్యపెడుతుందని భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే తెలంగాణ వచ్చింది కదా అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరుద్యోగ యువత ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ చిన్నమ్మగా పేరుందిన స్మ్మ స్వరాజ్ పార్లమెంట్లో తెలంగాణ ఆవశ్యకత గురించి ప్రశ్నిస్తేనే కదా తెలంగాణ బిల్లు కాంగ్రెస్ పార్టీ పెట్టిందన్నారు. రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సాయి నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానని కేసీఆర్ తెలంగాణ ఇచ్చామని కాంగ్రెస్ తెలంగాణ సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ మద్దతు లేకుండానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల్లో భాగంగా ఈ దేశానికి నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం వచ్చిందని చెన్నమనేని స్రవంతి స్పష్టం చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృాఎద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలుస్తున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి ముస్లిం మహిళలకు సాంత్వన కల్పించారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లతో మహిళలకు పెద్దపీట వేశారు. ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మహిళల శక్తిని ప్రదర్శించాయని, తద్వారా మహిళా లోకానికి రాజకీయ వార్త లభిస్తుందని అన్నారు. ప్రజలను పదార్థం చేసే ప్రధాన నేపథ్యానికి మహిళ ప్రధానమని, నారీ శక్తి ప్రధానవేదికగా నిలిచిందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎన్నికల ముందు వార్తల కోసమే విదేశీ పర్యటనలు చేస్తున్నారు..తెలంగాణ సంపదను దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది.ఎవరి సిఫారసు లేకుండా తెలుగు తేజాలకు పద్మవిభూషణ్, పద్మశ్రీ అవార్డు లకు ఎంపిక చేయడం గర్వకారణం. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుంది.తెలంగాణలో బీఆర్‌ఎస్ కనుమరు గవడం ఖాయం. కాంగ్రెస్ ను సైతం ప్రజలు విస్మరి స్తారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు నరేంద్ర మోదీ అభివృాఎద్ధిని చూసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరారు.

# అపోలో ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు



హైదరాబాద్, జనవరి 2024: రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం-జేఏవై) కింద అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చేస్తున్న ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకలెక్టర్ అనుదీప్ దుర్గిశెట్టి అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సీవోవో అపర్ణా రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగులకు చికిత్స అందించింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట దీపక్ చోడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా, జాయింట్ కలెక్టర్ మధుసూధన్,ఏఐఎంఎస్ఆర్ సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజేష్, అడ్మిన్ ఆఫీసర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్ట్ నోవాటెల్ హొటల్‌కు గ్రీన్‌కీ సర్టిఫికేషన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని జీఎంఆర్ ఎయిర్పోర్ట్ లో ఉన్న నోవాటెల్ హోటల్ కు నేషనల్ జ్యూరీ గ్రీన్ ఇండియా మరియు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ద్వారా అత్యంత గౌరవనీయమైన గ్రీన్ కీ సర్టిఫికేషన్ అందుకున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నోవాటెల్ జనరల్ మేనేజర్ సుఖ్బీర్ సింగ్, మాట్లాడుతూ 'గ్రీన్ కీ సర్టిఫికేషన్తో గుర్తించబడినందుకు మేము సంతోషిస్తున్నాము. ఇది స్థిరమైన కార్యకలాపాల పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. నోవాటెల్ హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ , తమ అతిథులకు అసాధారణమైన సేవల నాణ్యత మరియు ఆరోగ్యవంతమైన బసపై రాజీ పడకుండా పర్యావరణ అనుకూల పద్ధతులను అమలు చేయడానికి అంకితం చేయబడింది. ఈ గుర్తింపు హోటల్ కు ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది, ఈ ప్రతిష్టాత్మక పర్యావరణ సర్టిఫికేషన్ పొందిన దక్షిణ భారతదేశంలో మొదటి హోటల్గా మరియు భారతదేశంలో మూడవ హోటల్ గా నోవాటెల్ హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నిలిచింది. నోవాటెల్ ఎల్లప్పుడూ అతిథులకు స్థిరమైన ఆరోగ్యకరమైన వసతిని అందించడంపై దృాఎష్టి సారిస్తుంది. నీటి వినియోగం, కనీస వ్యర్థాల ఉత్పత్తి , సస్టైనబిలిటీ డెవలప్మెంట్ కోసం ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అత్యాధునికమైన ఈ. వి ఛార్జింగ్ స్టేషన్లు, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, గదుల్లో ఎనర్జీ సేవింగ్ ట్యాగ్లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, అతిథులకు ఆకుకూరలు అందించడానికి గ్రీన్ ప్యాచ్, ఆహార వ్యర్థాలను తగ్గించడం, లాండ్రీ నీటి వినియోగాన్ని మెరుగు పరచడం మొదలైన సౌకర్యాలను అమలు చేస్తు న్నాం. ఈ దశలన్నీ సహజ వనరులను సమర్ధ వంత ంగా ఉపయోగించడం మరియు పర్యావరణ పరిర క్షణను అందించే లక్ష్యంతో అమలు చేయబడు తున్నాము అని అన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మొగిలిపాక వెంకటేష్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః సోనియమ్మ రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నరిశెట్టి కిరణ్, ఉపాధ్యక్షులు జిమ్మల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్‌ఎస్ జాయింట్ సెక్రటరి మొగిలిపాక వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటేష్‌కు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఇచ్చిన దేవత సోనియమ్మపై అభిమానంతో జిల్లా వ్యాప్తంగా ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తో సాధ్యమని తెలిపారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరితే మంచి భవిష్యత్ ఉంటుందని అందరూ చేరాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వీరభాస్కర్‌రావు, కొళ్ల నాగరాజు, మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సారంగపాణి, 26వ డివిజన్ నాయకులు మొగిలిపాక రమేష్, పార్టీ కార్యకర్తలు సుంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్రలు నిర్వహిస్తాం

### కాంగ్రెస్ నేత, సీఏ వేణు గోపాలస్వామి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఘనమైన మెజారిటీతో విజయ దుందుభి మోగించడం ఖాయమని కాంగ్రెస్ నేత, సి ఎ వేణుగోపాలస్వామి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు మద్దతుగా ఆయన సోమవారం జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 1 నుంచి బంజారాహిల్స్ మీదుగా, సోమాజిగూడ వరకు పాదయాత్ర నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధమైన తీర్పు ఇచ్చారో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థు లు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని తెలంగాణలోని మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. సికింద్రా బాద్ పార్లమె ంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తాము పాదయాత్ర నిర్వహిం చి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఖైరతాబాద్ నియోజ కవర్గ వ్యాప్తంగా ఈ పాదయాత్రలో కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 30న అవేర్ గ్రూప్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ అవేర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ నెల 30న (మంగళవారం) ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆవేర్ గ్రూప్ డైరెక్టర్ జనరల్ రాజవర్దన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ... మహేశ్వరం లోని భగవతిపురంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్ లో సుమారు 5000 మంది పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ తదితరులు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని విభాగాల వైద్యులు ఈ శిబిరానికి రానున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 1975 లో తమ సంస్థను ఏర్పాటు చేసామని, రిటైర్డ్ ఐఏఎస్ , సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ పీకేఎస్ మాధవన్ నేతృాఎత్వంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజవర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సంజన, సీతారామయ్య, రమాకాంత్ రావు, మన్సూర్ అహ్మద్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళా మందిరంలో

# అలరించిన శ్రీ కృష్ణ రాయబార ఘట్టం

- ఆకట్టుకున్న సీతా కళ్యాణం నృత్య రూపకం
- మహేశ్వరం అంబదాస్ దంపతులకు ఘన సత్కారం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:శివానీ అర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శనివారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళా మందిరంలో మహేశ్వరం అంబదాసు దంపతులకు సన్మాన కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర, రంగ స్థల అభివృద్ధి సంస్థ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి సీనియర్ నాయకులు దొంతి శిల్పారెడ్డి, ప్రముఖ దర్శకులు గూడ రామక్రిష్ణ, ప్రముఖ రంగస్థల నటులు మొవ్వ దేవనాధ సూరి, ఎస్వీ రంగారావు అవార్డు గ్రహీత గుంటి పిచ్చయ్య హాజరై మహేశ్వ రం అంబదాసు దంపతులను సత్క రించారు. సభా కార్యక్రమం ప్రార ంభంలో డాన్స్ శ్రీ గురు రవళీ రమేష్ శిష్య కళ్యాణం నృత్య రూ పకం ప్రదర్శించారు. గాన కోకిల కర్నెకోట మహేశ్వర్ శ్రీ కృష్ను డుగా, మాడిశెట్టి రమేష్ దుర్యోధనుడుగా/ కర్ణుడుగా, కీర్తి అవార్డు గ్రహీత దొంతి జంగయ్య అర్జునుడు/ద్రోణాచార్యు డుగా శయన దృశ్యం నాటకాన్ని ప్రదర్శించి రక్తి కట్టించారు. చివరగా శ్రీ కృష్ణ రాయభార ఘట్టంలో బి.వి కాటంరాజు శ్రీ కృష్ణుడుగా, పుచ్చ సాంబశివారెడ్డి దుర్యోదనుడుగా, బి.ఎల్ శ్రీ రామ్ వికర్ణుడుగా, మహేశ్వరం అంబదాసు విదురుడుగా, ఒడ్డె సూర్యప్రకాష్ ధృతరాష్ట్రుడుగా, ఎస్. రామచంద్రరావు భీష్ముడుగా, వనపర్తి రాజేంద్రప్రసాద్ అశ్వద్ధామగా నటించి నాటకాభిమా నులను అబ్బుర పరిచారు. ఆద్యంతం ఆసక్తిగా సాగిన ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వక్తలు మాట్లాడుతూ ఒకనాటి ప్రజల వినోదదాయకమైన నాటక రంగాన్ని నేటి తరానికి కూడా రుచి చూపించి అబ్బుర పరిచే విధంగా తమ నటనా పటిమతో ఆకట్టుకున్న కళాకారులను అభినందించారు. రాబోయే తరాలకు కూడా నాటక రంగం గురించి తెలిసే విధంగా కాపాడుతున్న కళాకారుల కృషి అభినందనీయమని కొనియాడారు.

## గోకుల్ ప్లాట్స్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ లోని పలు సమస్యలు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, గోపి నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే కాలనీలలో పర్యటిస్తామని, తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాంబయ్య, సంజీవ రెడ్డి, శివాజీ,దుర్గారావు,ప్రకాష్ రెడ్డి, పంతులు, హరి, దేవా, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోజ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణలో నిర్వీర్యమైన భూదాన్ యజ్ఞ బోర్డును పునరుద్ధరించాలి

- అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ, తెలంగాణ ప్రభారీ షేక్ హుస్సేన్
- అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షణ భారత ఇంచార్జిగా మోటూరి కృష్ణ ప్రసాద్ నియామకం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్.: గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఉదాసీనతతో నిర్వీర్యమైన భూదాన్ యజ్ఞ బోర్డు ను తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పునరుద్ధరించాలని అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ, తెలంగాణ ప్రభారీ షేక్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ లో తెలంగాణ సర్వోదయ మండలి కార్యాలయంలో తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర సర్వసభ్య సమావేశం మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి షేక్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా, తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మోటూరి కృష్ణ ప్రసాద్ వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ భీం రావు అంబెద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని, అగ్నివీర్ వంటి తాత్కాలిక ఉద్యోగాలు ప్రవేశపెట్టి పటిష్టమైన రక్షణ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ నేతల సంకుచితమైన రాజకీయలతో దేశంలో మత విద్వేషాలు సృష్టిస్తూ భారతదేశ లౌకిక ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యతరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ను గాంధీయవాదులు శాంతియుత ఉద్యమాల ద్వారా ఎదుర్కోవాలన్నారు. భూదానోద్యమ సమయంలో ఆచార్య వినోభా పేద భూమిలేని రైతుల కోసం సేకరించిన భూములు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కోట్లాది రూపాయల విలువైన భూములు అన్యాక్రాంతమైనాయని, గతంలో దళితులకు ఇచ్చిన భూదాన భూములను సైతం గత ప్రభుత్వం లాగేసుకొని కార్పొరేట్ సంస్థలకు అప్పగించిందని మండిపడ్డారు. భూదాన భూములను ప్రభుత్వ స్థలాలుగా పేర్కొంటూ ,రెవెన్యూ అధికారులు బోర్డ్ ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెలాది ఎకరాల భూదాన భూముల కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉందని, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి భూకబ్జాదారులపై కఠిన చెర్యలు తీసుకొని వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలి అయన కోరారు. వెంటనే తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ యజ్ఞ బోర్డు ను ఏర్పాటు చేసి, మిగిలి ఉన్న భూదాన భూములను భూమిలేని పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ప్రముఖ సంఘసేవకులు మోటూరి కృష్ణ ప్రసాద్ ను అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షణ భారత ఇంచార్జి గా నియమించినట్లు షేక్ హుస్సేన్ ప్రకటించారు. అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షణ భారత ఇంచార్జి గా నియమితులైన మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... అధికారుల అలసత్వం మూలంగానే భూదాన్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల కోట్లు విలువ చేసే భూదాన భూములు కొన్ని అన్యాక్రాంతం కాగా, ఇంకా చాల ఖాళీగా ఉన్నాయని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి భూదాన బోర్డు ఏర్పాటు చేసి భూదాన భూములు ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షణ భారత ఇంచార్జి గా నియమించినందుకు అఖిల భారత సర్వ సేవ సంఘ్ కేంద్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ దక్షణ భారత దేశంలో సర్వ సేవ సంఘ్ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మోటూరి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు కాపాడి పేదలకు పంపిణి చేయడం కోసం తెలంగాణ సర్వోదయ మండలి కృషి చేస్తుందని తెలిపారు.



## సాధన స్కూల్‌లో ఘనంగా క్రీడా దినోత్సవం

- ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ (ఎస్ఐఐఎస్) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం రోజున మొదటి వార్షిక క్రీడా దినోత్సవం ఉమాంగ్‌ని ఘనంగా నిర్వహించింది. ఎస్ఐఐఎస్ చైర్మన్ సునంద్ సూరపనేని ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా విద్యార్థులు శాస్త్రీయ నృత్యం చేశారు. ఇది ఆహుతులను ఆకట్టుకుంది. మార్చ్ పాస్ట్ హైలైట్గా నిలిచింది. ఇది ఆర్మీ, నేవీ, బ్లాక్ కమాండో, వైమానిక దళానికి ప్రాతినిధ్యంగా ఉంది. డప్పు దరువులు దేశభక్తి స్ఫూర్తిని నింపాయి. స్కేటింగ్, యోగా, కరాటేలో పలు విన్యాసాలు చేస్తూ తమ అద్వితీయ ప్రతిభను ప్రదర్శించారు. 50 మీటర్లు, 100 మీటర్లతో పాటు వివిధ అథ్లెటిక్ ఈవెంట్లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'హులా హూప్ డ్రిల్', 'ఫ్యాన్ డ్రిల్, 'జుంబా' వంటి అద్భుతమైన కళ్లద్దాలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఐఎస్ చైర్పర్సన్ పద్మ ప్రియ సూరపనేని, సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ మురళీ మోహన్, మేనేజింగ్ డైరెక్టర్ సాధన సూరపనేని తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

- రాము యాదవ్
- బిజెపి నేత డాక్టర్ లక్ష్మణ్‌కు వినతి
- అవకాశం ఇస్తే ...గెలుపు తథ్యం



మల్కాజిగిరి మేజర్ న్యూస్: కేంద్రంలో మళ్లీ రాబోయేది బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వమేనని మల్కాజిగిరి పార్లమెంట్ సీనియర్ నాయకులు రామ్ యాదవ్ అన్నారు. కృష్ణ ధర్మ పరిషత్ జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న గొర్ల రామ్ యాదవ్ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే గెలుపు దిశగా ముందుకు సాగుతానని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సీటు కేటాయించె విషయంపై బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తుందని అందులో తనవంతుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని పేర్కొన్నారు. బిసి ల కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని పొగిడారు. తాను కూడా హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తూనే ఉన్నానని అధిష్టానం ఈ విషయాన్ని గుర్తించి తనకు మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కల్పిస్తే తప్పకుండా గెలిచి చూపిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ విషయంపై లక్ష్మణ్ కూడా సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.

## ప్రొ.కోదండరామ్‌కు సత్కారం



ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు దివ్యాంగ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తూ సంస్థ ప్రతినిధులు ప్రొ.కోదండరామ్‌ను సత్కరించారు. హబీబ్ మియా(రాష్ట్ర అధ్యక్షులు),ఎం.నర్సయ్య,వేదకుమారి,బొల్లం మహేందర్ (హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు),పరమేశ్, ఎన్.శ్రీనివాసరావు, సాంబశివరావు,వెంకన్న,కోటిలింగం,పరుశురామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్‌లో విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్,లో మరో గుండె మార్పిడి చికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వయించారు. అనంతపూర్ జిల్లాకు చెందిన 25 ఏళ్ల సాఫ్ట్వేర్ ఉద్యోగి మిస్టర్ దినేష్కు కేర్ ఆసుపత్రి వైద్యులు నిర్విరామంగా శ్రమించి గుండె మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసారు. కొంత కాలంగా దినేష్ గుండె డైలేటెడ్ కార్డియోమయోపతి తో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయినప్పుడు శ్రీ దినేష్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది, శ్వాస తీసుకోవడంలో అతని దైనందిన జీవితానికి అంతరాయం ఏర్పడింది. ఆటోమేటిక్ ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డీఫిబ్రిలేటర్ ఇంప్లాంటేషన్ చేయించుకున్నప్పటికీ, అతని పరిస్థితి మెరుగుపడలేదు. నిపుణుల మార్గదర్శకత్వం కోరుతూ, శ్రీ దినేష్ బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్లో ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ మరియు గుండె మార్పిడి సర్జన్ అయిన డాక్టర్ నగేష్ ని సంప్రదించారు. దీనితో డాక్టర్ నగేష్ మరియు వారి వైద్య బృాఎందం సమగ్ర మూల్యాంకనం తర్వాత, గుండె మార్పిడి సరైన చర్య అని నిర్ధారించబడింది. దీనితో మిస్టర్ దినేష్ జీవందన్లో నమోదు చేయబడ్డారు, మరియు రెండు నెలలకు పైగా ఆత్రుతతో వేచి ఉన్న తర్వాత, సరైన గుండె దాతను గుర్తించడం జరిగింది. కేర్ హాస్పిటల్స్లోని వైద్య బృాఎందం, డాక్టర్. నగేష్ నాయకత్వంలో, మరొక ఆసుపత్రిలో రోడ్డు ట్రాఫిక్ ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన రోగి నుండి గుండెను సేకరించి గుండె మార్పిడి శస్త్ర చిక్సితను కేర్ హాస్పిటల్స్లోని చీఫ్ కార్డియాక్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డాక్టర్ నగేష్ మరియు వైద్య బృాఎందం విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సను నిర్వయించారు. అవయవ మార్పిడి శస్త్రచికిత్సల వల్ల ఎంతోమంది నిరుపేదలు పునర్జీవం పొందుతున్నారని రాష్ట్ర జీవన్ దాన్ ఇంచార్జి డాక్టర్ స్వర్ణలత చెప్పారు. అవయవదా నంపై అవగాహన పెరిగితే చాలామందికి మేలు జరుగుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియాది కీలక పాత్ర అన్నారు. అవయవదానంపై అవగాహన పొంద డానికి అవయవదానంలోను, అవ యవమార్పిడి శస్త్రచికిత్సల్లోనూ దేశంలోనే రాష్ట్రం తొలిస్థానంలో ఉన్నదని తెలిపారు. అవయవమార్పిడి శస్త్రచికిత్సను ప్రభుత్వం ఆరో గ్యశ్రీ కింద ఉచితంగా చేయిస్తున్నదన్నారు. అవయవ దానం కోసం ముందుకొచ్చేవారి సమాచారాన్ని జీవ న్ద్ వెబ్సైట్లో ఉంచుతామని, ఎవరైనా బ్రెయిన్ డెడ్కు గురైతే బంధువులకు కౌన్సెలింగ్ ఇచ్చి అవయ వాలు సేకరిస్తామని చెప్పారు. అతని అవయవాలు సరిపోయే రోగికి అమర్చుతామని వివరించారు.అవయవదానంతో మరణించి కూడా జీవించవచ్చని, ఇది ఎంతో మందికి పునర్జన్మను ప్రసాదిస్తుందని కేర్ ఆసుపత్రి బంజారాహిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సయ్యద్ కమ్రాన్ హుస్సేన్, పేర్కొన్నారు. డాక్టర్ అజిత్ సింగ్ ఆసుపత్రి మెడికల్ సూపెరిఇండెంట్ మాట్లాడుతూ అవయవ దానం చేసే దాతలు దైవంతో సమానమని అవయవాలను దానం చేసిన దాతలకు ప్రత్యేక కృాఎతజ్ఞతలుతెలిపారు . అవయవదానం చేయడం దేవుడు ఇచ్చిన వరము న్నారు. దీనివల్ల మనిషి మరణించి కూడా ఇతరుల శరీ రాల ద్వారా జీవించవచ్చన్నారు

# యూ5ఎ క్రియేటివ్ మల్టీమీడియా సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## • యువత మల్టీ మీడియా రంగంలో రాణించాలి • స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం క్రియేటివ్ మల్టీ మీడియా సంస్థ వారు రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి. సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు.ఖ5చ సంస్థ చైర్మన్ సి.హెచ్ . సుబ్రహ్మణ్య శ్రీనివాస్ గత 22 సంవత్సరాలుగా మన దేశంలోని వినియోగదారులతో పాటు విదేశాలలో కూడా మంచి పనితనంతో వినియోగదారులను సంపాదించుకొని వారికి అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయిలో సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు గడించడం హర్షణీయమని ప్రశంసించారు. సృజనాత్మకత రంగం వారి అవసరాలు, వ్యాపారం, వాణిజ్య రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉంటుందని అందుకోసం యువత ఆ రంగంలో కూడా వృత్తి రీత్యా స్థిరపడాలని, తద్వారా ఎంతో మందికి స్ఫూర్తిని అందించాలని సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు.

# ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో సి.ఎం. రేవంత్‌రెడ్డి పాల్గొంటున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 31వ తేదిన ఏల్బీ స్టేడియంలో నూతనంగా నియమింపబడే స్టాఫ్ నర్సులకు ఉద్యోగ నియామకాల పత్రాలు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు శరవేగంగా చేపడుతున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టినా చోంగ్తు,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్,బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,జాయింట్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ ఆశోక్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిలతో ప్రత్యేకంగా క్రిస్టినా చోంగ్తు సి.ఎం. రేవంత్‌రెడ్డి పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 500 మంది నిరుపేద రోగుల సహాయకులకు పరిశుభ్రమైన మాంసహార భోజనాన్ని వడ్డించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ స్వర్గీయులైన తన తల్లిదండ్రుల పేరుమీద ట్రస్టును నిర్వహిస్తూ,వారి ఆశీర్వంతో తన కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్ధతుతో సర్వ శక్తిమంతుడు,తనను ప్రతి సామాజీక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసుకున్నందుకు శిరస్సువంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈనాడు ప్రత్యేకంగా అందరికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు,మహ్మద్ అబ్దుల్ ముజీబ్,వైదిక,బి. శంకర్,శ్రీధర్‌నాయుడు,ఆసుపత్రి అధికారి శేఖర్, జిల్లా జిల్లా అసోసియేట్ జిల్లా ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్,ముస్తఫా షరీఫ్,హబీబ్ ఛావూష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రాకు వెళ్ళిన అబ్బు షేర్ భాయ్‌ను సత్కరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ సోమవారం ఉమ్రాకు వెళ్ళుతున్న ఎం.డి. లైన్స్‌కు చెందిన అబ్బు షేర్ భాయ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హారూన్ ఫర్హాన్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఆమిర్ అలీని సత్కరించిన ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర గవర్నర్ కోటాలో ఏమ్మెల్సీగా నియమితులయిన సియాసత్ ఉర్దు దినపత్రిక ఏడిటర్ అమీర్ అలీని మర్యాద పూర్వకంగా టి.ఎన్.జి .వోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీకల్సి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ మైనార్టీ వర్గానికి అమీర్ అలీ సేవలు ఎంతో అవసరమని,రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో రాష్ట్రానికి మరిన్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గవర్నర్ కోటాలో ఫ్రొ.కోదండరామ్,అమీర్ అలీలను నియమించినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి శిరస్సువంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ నసీరుద్దీన్,వికాస్‌రెడ్డిలు పాల్గొన్నారు



కాప్రా, మేజర్‌న్యూస్ ః కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన లక్ష్మారెడ్డి రెడ్డి ని చర్లపల్లి కార్పొరేటర్, ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీదేవి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సత్కరించి,మల్లన్న క్షేత్రం వద్ద భక్తులకు అన్ని రకాల సదుపాయాల కల్పనకు కృాఎషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు



‘ ఉమ్మడిసింగు’ పురస్కారంః ఆధ్యాత్మిక గేయాల రచయిత బండారుపల్లి రామచంద్రరావుకుఇ మానవతావాది ఉమ్మడిసింగు హనుమంతరావు స్మారకపురస్కారాన్ని శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ త్యాగరాయగానసభలో ప్రదానం చేసింది.ముఖ్యఅతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ హాజరయ్యారు. రఘుశ్రీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ప్రధాని మోడీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను బూత్ స్థాయిలో తీసుకువెళ్లాలి

## • పెరిక సురేష్ •పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రధాని మోడీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను బూత్ స్థాయిలో తీసుకువెళ్లాలని బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం గామ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా పార్టీ శ్రేణులు, మండల కో ఆర్డినేటర్స్, కో కోఆర్డినేటర్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పెరిక సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో ఫిబ్రవరి 4 నుంచి 11 తేదీ వరకు ప్రతి ప్రవాసి కార్యకర్త గ్రామంలో 24 గంటలు ఉండాలని సూచించారు. ప్రధాని మోడీ నేతృాఎత్వంలోని కేంద్ర సర్కారు ప్రవేశ పెట్టిన అనేక పథకాలను గత పదేళ్లలో మోడీ పాలనలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిచేలా చేసిన వాస్తవాలను ప్రతి ఇంటికీ తెలియజేయాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ బీజేపీ గెలిచేల కృాఎషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి మండలంలో కమిటీలు, శక్తి కేంద్రం, బూత్ కమిటీలు, పన్నా కమిటీలు, వాట్సాప్ గ్రూప్ ల్లో యాక్టివ్గా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పల్నాటి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ , కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూ. దన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి , దాసోజు చారీ , గోగిరెడ్డి లచ్చి రెడ్డి, ప్రోగ్రాం కో కోఆర్డినేటర్ మునికుమర్, మండల అధ్యక్షులు, కో ఆర్డినేటర్ లు, కో కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందనగర్ బస్తీలో ఉద్రిక్తత



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ వివేకానందనగర్ బస్తీలో సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది.ఎన్నోఏళ్ళుగా నివాసం ఉంటున్న తమ ఇళ్ళను కూల్చివేసారని స్థానికులు ఆందోళన చెందారు.స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ ,యువనేత ముఠాజయసింహా,గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ,బీఆర్ఎస్,బీజేపీ నేతలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రజలకు అండగా నిలిచారు. రెవెన్యూఅధికారులు,పోలీసులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.ఉద్రిక్తత చోటుచేసుకుంది.పోలీసులు పలువురునేతలను ,ప్రజలను అదుపులోకి తీసుకున్నారు.గరీబోళ్ళు వీరికి పునరావాసం కల్పించాలి-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ నియోజకవర్గంలోని స్వామి వివేకానంద నగర్ బస్తీని కోర్టుడైరెక్షన్ ఉందని చెప్పేసి పోలీసు వాళ్ళు వచ్చి మొత్తం కూల్చివేయుడం సరికాదని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేసారు.తాను కలెక్టర్‌తో మాట్లాడటం జరిగిందన్నారు.'తాము చావడానికైనాసిద్ధం కానీ బైటికి వెళ్ళే ప్రసక్తిలేదని ప్రజలు తెగేసి చెబుతున్నారు. నాకు తెలిసిన వాళ్ళు 50యేళ్లుగాఇక్కడే ఉన్నారు. తాతల పెళ్ళిళ్ళు,తండ్రుల పెళ్ళిళ్ళు.పిల్లల పెళ్ళిళ్ళు.పిల్లల పిల్లల పెళ్ళిళ్ళు అయ్యాయని '-ప్రజల తరపునకలెక్టర్‌తో మాట్లాడటం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గరీబోళ్ళ ఇళ్ళు తీసేయడం మంచిది కాదని, కూల్చివేసిన ఇళ్ళకు దగ్గరలోనే పునరావాసం కల్పించాలని కలెక్టర్‌ను కోరామన్నారు..డబల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాలని కోరామన్నారు..మొన్నమొన్నవచ్చిన ఎవరో కోర్టులో కేసు వేసి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని, ప్రజలకు న్యాయం చేసేంతవరకు విశ్రమించమని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# నేడు హిమాయత్ నగర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నూతన డ్రైనేజ్, రోడ్ల పనులకు హిమాయత్ నగర్ డివిజన్ లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి శంకుస్థాపనలు చేయనున్నారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ వెల్లడించారు. గడిచిన ఎన్నికల సమయంలో డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు స్ట్రీట్ నెంబర్ 5, 9 లలో రోడ్లు, స్ట్రీట్ నెంబర్ 10, విటల్వాడి బస్తీలో డ్రైనేజ్ పైప్ లైన్ల పనులను ప్రారంభిస్తున్నారని అన్నారు. ఈ ప్రజాప్రయోగకరమైన పనులను స్థానిక కార్పొరేటర్ చూపిన ప్రత్యేక చొరవ కారణంగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి నేడు డివిజన్లో శంకుస్థాపనలు చేపడుతున్నారని వెల్లడించారు. రానున్న రోజుల్లో కార్పొరేటర్ రోడ్లు, వీధి దీపాలు , కమ్యూనిటీ హాళ్లు, త్రాగునీరు వంటి పనులను చేపట్టి సమస్యలు లేని డివిజన్ గా హిమాయత్ నగర్ ను తీర్చిదిద్దనున్నారని చెప్పారు. కనుక డివిజన్లోని ప్రజలు, ఆత్మీయులు, సానుభూతిపరులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా జి. రామన్ గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# హెూవార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్ గేమ్‌ఛేంజర్స్ 2024లో డిజిటల్ గేమ్ల జీవితాన్ని మార్చే శక్తి ప్రదర్శన



హైదరాబాద్: మేజర్ న్యూస్: హావార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్, ప్రవర్తనాపరమైన అంతర్దృాఎష్టులు, వాణిజ్య నైపుణ్యం, అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతికతలను సమగ్రపరిచే మహిళా యాజమాన్యంలోని మార్గదర్శక బృాఎందం, సానుకూల మార్పును ప్రభావితం చేయడానికి, గేమ్ఛేంజర్స్ 24ని జనవరి 18న న్యూ ఢిల్లీలోని ది క్లారిడ్జ్లో నిర్వహించింది. . ఈ మైలురాయి ఈవెంట్ ఉసైద్ నిధులతో అవార్డ్-విన్నింగ్ గేమ్, గో నిషా గో, 1519 ఏళ్ల బాలికలలో వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించేందుకు వారిలో జ్ఞానం మరియు ప్రవర్తనలను రూపొందించడంలో గణనీయమైన ప్రభావాన్ని చూపింది. 300,000 మంది యుక్తవయస్కులు డౌన్లోడ్ చేసిన రోల్-ప్లే గేమ్, అవతార్ ద్వారా ఎంపిక చేసుకునే శక్తిని మరియు వారు తీసుకునే నిర్ణయాలు వారి జీవితాలను ఎలా రూపొందిస్తాయో చూపిస్తుంది. గేమ్లో తల్లిదండ్రులతో చర్చలు, ఋతుస్రావం, సమ్మతి, గర్భనిరోధకం, ఆహ్లాదకరమైన, ఇంటరాక్టివ్ మార్గంలో ముందస్తు వివాహాన్ని ఆలస్యం చేసే ఐదు స్థాయిలు ఉన్నాయి. మొదటి యాదృాఎచ్ఛిక నియంత్రణ ట్రయల్ లో రుజువు చేసినట్లుగా, ఎంపికలు, వారి ఫలితాలను చూడగల సామర్థ్యంతో పాటుగా గేమ్లో సమాచారం, వనరులను అందించే 26 మంది భాగస్వాములకు ప్రత్యక్ష ప్రాప్యత జ్ఞానం, స్వీయ-సమర్థత, ఉద్దేశంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఆటలపై నిర్వహించిన పరిశోధన యొక్క బంగారు ప్రమాణం. హెచ్డిఐ రీసెర్చ్ లీడ్ అపర్ణ రాజ్, డిజిటల్ గేమ్పై తొలిసారిగా నిర్వహించిన పరిశోధనల్లో పెద్ద ఎత్తున పరిశోధన ఫలితాలను వెల్లడించారు. ఈ అధ్యయనం పాట్నా, జైపూర్, ఢిల్లీలో సుమారు 2000 మంది బాలికలను చేర్చుకుంది. ఈ ప్రాంతాలు బాల్య వివాహాలు, గర్భం యొక్క అధిక రేట్లు ఉన్న ప్రాంతాలను సూచిస్తాయి, ఇది అమ్మాయి విద్య, వృాఎత్తి మరియు జీవిత సామర్థ్యాలకు అంతరాయం కలిగించవచ్చు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి బస్తీ, కాలనీలలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృాఎషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మౌళిక వసతులు కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబందించిన అధికారుల దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పాటు పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
నంద్యాల రోడ్డు శాఖ, కర్నూలు జిల్లా, ఫోన్ నెం.:08518 289544
email: bm1243@unionbankofindia.com

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)**

దిగువ వారికి తేది: 12.01.2024
రుణగ్రస్తుడు: శ్రీ పట్టపర్ల శశికిరణ్ గౌడ్ తండ్రి పేరు: పి.క్రిష్ణయ్య గౌడ్, విల్లా నెం.128, ప్లాట్ నెం. 128, రిచ్‌మండ్ విల్లాస్, సన్‌సిటీ రోడ్డు, హైదర్‌గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణా - 500048.
కో-ఆబ్లిగెంట్: శ్రీమతి పట్టపర్ల కవిత ఎస్ కె గౌడ్ భర్త పేరు: పి శశికిరణ్ గౌడ్, విల్లా నెం.128, ప్లాట్ నెం. 128, రిచ్‌మండ్ విల్లాస్, సన్‌సిటీ రోడ్డు, హైదర్‌గూడ గ్రామం, హైదరాబాద్, తెలంగాణా - 500048.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ పి.శశికిరణ్ గౌడ్ & శ్రీమతి పి కవిత ఎస్ కె గౌడ్ కి చెందిన ఆస్తి అమ్మకం.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నంద్యాల రోడ్డు శాఖ (12431) సెక్యూర్డ్ క్రెడిటార్ వారు నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద 07-04-2021 తేదీ గల డిమాండ్ నోటీస్ జారీ చేశారు. నిర్దేశించిన కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి 03-08-2022న స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన ఈనోటీస్ అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించేందుకు మాకు తప్పని సరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది, సమయం మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.
అందువలన, అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ లోగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, బ్యాంక్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు చెల్లిస్తే చట్టంలోని సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొన వచ్చును.
ఆస్తి షెడ్యూలు: తెలంగాణా రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఎస్ఆర్ఓ రాజేంద్ర నగర్, రాజేంద్రనగర్ మండలం, హైదర్‌గూడ గ్రామం 118/ఈ, 119, 119/ఈ మరియు 121, 121/ఏఏలో ఉన్న, లేఅవుట్ పర్మిట్ నెం. ఎల్.పి.23/యంపి2/పిఎల్‌జి/హెచ్‌ఎండిఏ/2008 & ప్రొసీడింగ్ లేఖ సంఖ్య 5221/యంపి2/పిఎల్‌జి/హెచ్‌ఎండిఏ/2007 తేదీ 29.10.2008 ఆఫ్ హెచ్‌ఎండిఏ ద్వారా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారిచే అనుమతి పొందిన లేఅవుట్‌లో " రిచ్‌మండ్ విల్లాస్" పేరు గల నివాసపు విల్లా లే అవుట్‌లో 3800 చ.అడుగుల సూపర్ బిల్టప్ ఏరియాతో 391.00 చ.గజాల లేదా 327 చ.మీటర్ల విస్తీర్ణంగల కొంత నిర్మాణం పూర్తయిన, శ్రీ పి.శశికిరణ్ గౌడ్ & శ్రీమతి పి కవిత ఎస్ కె గౌడ్ కి చెందిన విల్లా నెం. 128 యావత్తు. హద్దులు: తూర్పు : 30'-0' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 117, ఉత్తరం: ప్లాట్ నెం. 129, దక్షిణం: ప్లాట్ నెం. 127.
ప్రదేశం: కర్నూలు
తేది: 12-01-2024
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# డా. మల్లు రవికి అభినందనల వెల్లువ

దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా డా.మల్లు రవి కి కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టానికి రాజ్యాంగ బద్దంగా రావలిసిన హక్కుల గురించి మల్లు రవి నేతృాఎత్వంలో చర్చలు జరిపి రాష్ట్ర అభివృాఎద్ధికి తనవంతు కృాఎషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, అరవింద్ రెడ్డి, చున్ను పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రతినిధి డా.మల్లు రవిని కలిసిన నర్సారెడ్డి భూపతిరెడ్డి..** సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజ, సిపిఐ సెంట్రల్ కమిటీ సభ్యులు కె నారాయణ, మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషాలను న్యూ డిల్లీలోని సిపిఐ జాతీయ కార్యాలయంలో సోమవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సింగం చరణ్ కౌశిక్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించినందుకు డిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవికి నర్సారెడ్డి భూపతిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# రానున్న రోజుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీన ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్లో జరగబోవు కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్న నేపద్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృాఎద్ధిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, ప్రభుత్వాలు ఏమైనా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన సూచనలను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 3వ తేదీ సమావేశంలో వివరిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ కార్యకర్తలు అందరూ విచ్చేసేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మహేశ్వరి శ్రీహరి జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగల శిల్పికి పద్మశ్రీ అవార్డు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన స్థపతి, సలహాదారుడిగా విధులు నిర్వహించిన డాక్టర్ వేలు ఆనందాచారి తెలంగాణ నుంచి పద్మ శ్రీ అవార్డ్ సాధించారు. సైదాబాద్ లోని కూర్మగుడా పూల తోట లో చిన్న ఇంటిలో కుటుంబంతో నివాసముంటున్నారు. ఏపీలోని చిత్తూరు జిల్లా వెన్నంపల్లి గ్రామంలో 1952, జూన్ 1న జన్మించారు. 1972లో టీటీడీ శిల్ప కళాశాలలో నాలుగేళ్ల శిల్పకళా కోర్సులో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. థియలాజికల్ యూనివర్సిటీ యూకే సికింద్రాబాద్‌బ్రాంచి ద్వారా పీహెచ్ అందుకున్నారు. 1975లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ శిల్పకళాశాలలో అధ్యాపకుడిగా చేరి 1978 వరకువిధులు నిర్వర్తించారు. 1980లో శ్రీశైలం దేవస్థానం ప్రాజెక్టో పనిచేశారు. 1987లో ఆయనకు అఖిల భారత చిత్రకళా పోటీల్లో బంగారు పతకంలభించింది. 1990లో ఉపస్థపతిగా పదోన్నతి పొంది, ద్వారకా తిరుమల దేవస్థానంలో విధులు నిర్వహించారు. 2009లో ప్రధాన స్థపతిగా విధుల్లోకి చేరి, 2010లో పదవి విరమణ పొందారు. అనంతరం ఆయన డాక్టర్ సుందర రాజన్ స్థపతితో కలిసి 'మయమత', కాశ్యప శిల్ప గ్రంథాలను తెలుగులో అనువాదం ప్రచురణకు కృాఎషి చేశారు. 2014లోశ్రీశైలం దేవస్థాన ఆస్థాన స్థపతిగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ఆవిర్భావ అనంతరం 2018లో అదనపు స్థపతి సలహాదారుడిగా నియమితులై 2019లో స్థపతి సలహాదారుగా ఆలయ ఉద్ఘాటన వరకుకొనసాగారు. ప్రస్తుతం ఆయన కర్ణాటక, కేరళ, తెలంగాణ తదితర రాష్ట్రాల్లోని వివిధ దేవాలయాల వునర్నిర్మాణ, జీర్ణోద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారు. వేలు ఆనందాచారి 101 మెడిసిన్ వర్ణ చిత్రాలను చిత్రీకరించి, 2002 సంవత్సరంలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ప్రయత్నం చేశారు. ఈయనకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు, గ్లోబల్ ఇండియా, వండర్ బుక్ ఆఫ్ రికార్డు, ఎవరెస్ట్ బుక్ ఆఫ్ రికార్డు, మిరాకిల్ బుక్ ఆన్ నే రికార్డు వంటి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈయనను హైదరా లలిత కళా తోరణం ఆధ్వర్యంలో అనేక అవార్డులు, రివార్డుల ద్వారా చిత్రీకరించి, 2002 సంవత్సరంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ప్రయత్నం చేశారు. ఈయనకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు, గ్లోబల్ ఇండియా,వండర్ బుక్ ఆఫ్ రికార్డు, ఎవరెస్ట్ బుక్ ఆఫ్ రికార్డు, మిరాకిల్ బుక్ ఆఫ్రికార్డు వంటి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈయనను హైదరాబాద్ లలిత కళా తోరణం ఆధ్వర్యంలో అనేక అవార్డులు, రివార్డుల ద్వారా సన్మానించారు. అదే విధంగా రాయిగిరిలో బుద్ధుడి విగ్రహం రూపొందించే సమయంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. శిల్పకళలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను 2002, 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారానికి అందుకున్నారు. 2013లో కళారత్న అవార్డు సొంతమైంది.



# మూడు రోజుల్లో ముగియనున్న ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ గడువు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ గడువు జనవరి 31 తో ముగిసి పోతున్నందున కమిషనర్ రోనాల్డ్ రాస్ సూచన మేరకు జిహెచ్ఎంసి పరిధిలోని వ్యాపారులు త్వరగా రెన్యువల్ చేసుకోవాలని అంబర్పేట్ సర్కిల్ డివ్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జ్యోతిబాయ్ వెల్లడించారు. లైసెన్సును రెన్యువల్ చేసుకోలేని పక్షంలో ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31వ తేదీ వరకు లైసెన్స్ రుసుములో 25%, ఏప్రిల్ ఒకటి నుంచి 50% జరిమానా విధిస్తామన్నారు. ఎలాంటి పెనాల్టీ లేకుండా రుసుము చెల్లించి జనవరి 31వ తేదీ వరకు రెన్యువల్ చేసుకోవచ్చునని వెల్లడించారు దీనికి మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉన్నందున వ్యాపారులు త్వరపడాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస్ 79వ వర్ధంతి

## కరాటే కల్యాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్; శ్రీఆదిభట్ల శ్రీ కాళపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు కరాటే కల్యాణి ఆధ్వర్యం లో నేడు శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస్ 79 వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్టు శ్రీఆదిభట్ల శ్రీ కాళపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు కరాటే కల్యాణి పేర్కొన్నారు. త్యాగరాయి ఆరాధన ఉత్సవాలు కూడా నేడే జరుగుతున్న తరుణం లో కళాకారులు, కవులు, నగర ప్రముఖులు, హరికథ కథకులు మొదలగు వారుభజరవుతున్నారని, త్యాగరాయ కీర్తనలు, హరికథలు పంజాగుట్ట తోపాజ్ భవనం లో వైస్రాయి కమ్యూనిటీ హాల్ లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. శ్రీఆదిభట్ల శ్రీ కాళపీఠం 2011 నుంచి వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. శ్రీఆదిభట్ల శ్రీ కాళపీఠం ఎన్నో రికార్డ్స్, అవార్డ్స్ సొంతం చేసుకుంది.

## సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్. రైల్వే, పవర్ సెక్టార్ పి.ఎస్.యుల కోసం రూ. 25,164.3 మి విలువైన అదనపు ఒప్పందాలు

SALASAR
Building a stronger future

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ ఇంజనీరింగ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్లో వన్ స్టాప్ సొల్యూషన్ ప్రొవైడర్. టెలికాం టవర్ల రూపకల్పన మరియు తయారీలో రైల్వే మరియు పవర్సెక్టార్ల కోసం టర్న్కీఈపీసీ సేవలను అందించడంలో కంపెనీ నిమగ్నమై ఉంది. రైల్వే మరియు పవర్ సెక్టార్ పిఎస్యు ఆర్డర్ల స్థితిని పంచుకోవడం పట్ల కంపెనీ సంతోషంగా ఉంది. వివిధ ప్రతిష్టాత్మకమైన పవర్సెక్టార్పీఎస్యూ మరియు ఇండియన్రైల్వే ద్వారా అందించబడిన ట్రాన్స్మిషన్ లైన్లు, సబ్-స్టేషన్లు డిస్ట్రిబ్యూషన్ లైన్ల కోసం రూ. 7,310.3 మిలియన్ల వరకు కాంట్రాక్టులను అమలు చేయడం ద్వారా కంపెనీ రైల్వే మరియు పవర్ సెక్టార్లో తన ఉనికిని విజయవంతంగా నిర్మించుకుంది. రూ. విలువైన అదనపు ఒప్పందాలను పూర్తి చేయడానికి ముందస్తు దశలో ఉంది. 25,164.3 మిలియన్లు, భారతీయ రైల్వేలు మరియు వివిధ విద్యుత్ రంగ పి.ఎస్.యు లు గత రెండు సంవత్సరాలుగా ప్రదానం చేశాయి.ఇంకా, కంపెనీ వివిధ అదనపు కాంట్రాక్టుల కోసం విజయవంతమైన బిడ్డర్లు (-1)గా ప్రకటించబడింది, రూ. 9,793.7 మిలియన్లు, భారత ప్రభుత్వం యొక్క పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం కింద 'నష్టం తగ్గింపు కోసం పంపిణీ మౌలిక సదుపాయాల' అభివృాఎద్ధిపై దృాఎష్టి సారిస్తోంది. ఎస్.టి.ఈ.ఎల్ దాని ఆర్డర్ పుస్తకాన్ని రెండు వర్గాలుగా వర్గీకరిస్తుంది, () కాంపిటేటివ్ ఆర్డర్లు మరియు () నిరంతర రెగ్యులర్ బిజినెస్ ఆర్డర్లు. తేదీ నాటికి, కంపెనీ చేతిలో రైల్వే మరియు పవర్ సెక్టార్ నుండి పోటీ ఆర్డర్ల కేటగిరీల నుండి అమలు కాని ఆర్డర్ బుక్ ఉంది, దీని విలువ రూ. 14,202.71 మి. టెలికాం రంగం నుండి మా విశ్వసనీయ కస్టమర్ల నుండి నిరంతర, సాధారణ మరియు పునరావృాఎత వ్యాపార ఆర్డర్ల ద్వారా ఆర్డర్ బుక్ మరింత ఆరోగ్యవంతంగా ఉంటుంది, దీని విలువ రూ. 325-350 నెలవారీ, సుమారుగా అనువదిస్తుంది. వార్షిక విలువ రూ. 4,200

# హైదరాబాద్ కామిక్ కాన్ 2024 అద్భుతంగా తిరిగి హైదరాబాద్ వాసులను గణతంత్ర దినోత్సవం వారాంతంలో అలరించింది

**రోజుకు దాదాపు 4000 మంది కాస్ ప్లేయర్స్ కన్వెన్షన్‌లో , రెండు రోజులలో దాదాపు 37,000 మంది వారాంతాన్ని జరుపుకోవడానికి తరలివచ్చారు.**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: మారుతి సుజుకి అరేనా హైదరాబాద్ కామిక్ కాన్, 75వ గణతంత్ర దినోత్సవం తర్వాత జనవరి 27 మరియు 28, 2024న జరిగింది. కామిక్ వుస్తకాలు, మాంగా, యానిమే, సూపర్ హీరో చలనచిత్రాలు మరియు అన్ని వినోదాల కమ్యూనిటీని ఒకచోట చేర్చి, వేడుకను పూర్తి స్థాయిలో చూసే ఉత్సాహభరితమైన అభిమానులతో ఉత్కంఠభరితంగా తిరిగి వచ్చిన ఈ ఈవెంట్ గొప్ప విజయాన్ని సాధించింది. హాజరైనవారు వారి అంతర్గత అభిమానాన్ని కాస్ప్లేకి మార్చారు మరియు వారి గీక్డమ్ను ప్రదర్శనలో ఉంచారు, ఇతరులు ఇంటరాక్ట్ అయ్యారు మరియు టోర్నమెంట్లు, ఇతర ఆటలలో పాల్గొన్నారు. 2024 కాన్ లుఫీ, నరుటో, మాలెఫిసెంట్, చైన్సా మ్యాన్ మరియు మరిన్ని వంటి యానిమే క్యారెక్టర్ల పట్ల ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న అభిమానాన్ని మరియు ప్రేమను చూసింది, అయితే కొందరు డెడ్పూల్, జోకర్ మరియు అనేక స్పైడర్మ్యాన్ వైవిధ్యాలను తిరిగి తీసుకువచ్చారు. రోజుకు దాదాపు 4000 మంది కాస్ప్లేయర్లు కన్వెన్షన్లో పాల్గొన్నారు మరియు రెండు రోజులలో దాదావు 37,000+ మంది హాజరైనవారు అత్యుత్తమ వారాంతాన్ని జరుపుకోవడానికి తరలివచ్చారు. ప్రదర్శన లైనప్లో ప్రముఖ అతిథులు రానా దగ్గుబాటి, విశ్వక్ సేన్, వరుణ్ తేజ్ వివిధ సెషన్లలో ఉన్నారు, తర్వాత అల్తాఫ్, గీక్ ఫ్రూట్, పాంథర్, అఫ్సర్ సయ్యద్, మూజ్ మరియు ప్రాక్సిమిటీ క్రూ వంటి ప్రముఖ కళాకారులు తమ శక్తివంతమైన ప్రదర్శనలతో రెండు రోజులు అలరించారు. చివరగా, ప్రియమైన హాస్యనటులు ఆకాష్ గుప్తా, రోహన్ జోషి మరియు సాహిల్ షా ప్రధాన వేదికపై నవ్వుల కోలాహలం సృష్టించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కామిక్ వుస్తక సృష్టికర్తలు మరియు కళాకారులతో పాటు కామిక్స్ను గొప్పగా ప్రదర్శించారు, అలాగే హైదరాబాద్కు చెందిన సొంత ఆర్టిస్ట్ రాజేష్ నాగులకొండ, అభిజిత్ కిని, బకర్మాక్స్, ప్రసాద్ భట్, ఇండస్వర్స్ నుండి హాజరైన వారి కోసం ప్రత్యేక సెషన్లు జరిగాయి. హోలీ కౌ ఎంటర్టైన్మెంట్, గార్బేజ్ బిన్, బుల్స్ ప్రెస్, ఆర్ట్ ఆఫ్ సావియో, సూఫీ కామిక్స్, సౌమిన్ పటేల్, హ్యాపీ ఫ్లఫ్ మరియు మరెన్నో అంతర్జాతీయ కళాకారులైన దానేష్ మొహియుద్దీన్ మరియు మార్వెల్ కామిక్స్ రికో రెంజీ వంటి వారితో కలసి ఈ ఈవెంట్ను అలరించారు. నరుటో, డెత్ నోట్, జుజుట్సు కైసెన్, వన్ పీస్ మరియు ఇతర ప్రసిద్ధ ధారావాహికలతో కూడిన అనేక రిటైల్ అనుభవాలు అలాగే అమర్ చిత్ర కథ, సంజయ్ గుప్తా యొక్క రాజ్ కామిక్స్ మరియు పెంగ్విన్ రాండమ్ హౌస్ వంటి భారతీయ కామిక్స్ కూడా వేలాది మంది పాప్ సంస్కృతి ఔత్సాహికులకు కొన్ని ప్రధాన ఆకర్షణలు. . అనుభవపూర్వక జోన్లలో సోనీ పిక్చర్స్ ఇండియా యొక్క మేడమ్ వెబ్, క్రంచైరోల్ మరియు మారుతి సుజుకి అరేనా ఉన్నాయి, ఇవి భారీ సంఖ్యలో అభిమానులకు హాట్స్పాట్లుగా ఉన్నాయి. కన్వెన్షన్లో రేసింగ్ సిమ్యులేటర్లు, వర్చువల్ రియాలిటీ గేమ్లు, ప్లేస్టేషన్ కన్సోల్లు, రోజువారీ టోర్నమెంట్లు, ఎస్పోర్ట్స్ మరియు ప్రముఖ స్ట్రీమర్లు మరియు హాజరైన వారందరికీ అనేక ఇతర ఉత్తేజకరమైన కార్యకలాపాలతో పాటు గేమింగ్ అనుభవాలను కలిగి ఉన్న గేమింగ్ అరేనా (గ్రా యొక్క ది ఎస్పోర్ట్స్ క్లబ్తో కలిసి) ది అరేనా ప్రదర్శించబడింది. కామిక్ కాన్ ఇండియా గురించి నటుడు రానా దగ్గుబాటి మాట్లాడుతూ, కామిక్స్ ఒక ఉపసంస్కృతి లాంటిది, ఇది సినిమాలా కాదు, దీనికి చాలా సముచిత ప్రేక్షకులు ఉన్నారు. కానీ కామిక్ కాన్ ఇండియా అనేది కామిక్ వుస్తక ప్రియులను ఒకచోట చేర్చే ఏకైక పెద్ద సమావేశం, నిజమైన, కల్పిత, పౌరాణిక పాత్రలు అన్నీ ఒకే చోట వస్తాయి. హైదరాబాద్ కామిక్ కాన్ విజయంపై, కామిక్ కాన్ ఇండియా వ్యవస్థాపకుడు జతిన్ వర్మ మాట్లాడుతూ, 3 సంవత్సరాల తర్వాత తిరిగి వస్తున్న కామిక్ కాన్పై హైదరాబాద్ ప్రజల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన చూడటం నాకు ఆనందంగా ఉంది. అభిమానుల ఉత్సాహం మరియు శక్తి మా అంచనాలను మించిపోయింది, ఈ నగరంలో కామిక్స్ మరియు పాప్ సంస్కృతిపై లోతైన ప్రేమను వునరుద్ఘాటించింది. కమ్యూనిటీ నుండి వచ్చిన మద్దతు అభిమానులకు కలిసి రావడానికి, వారి అభిరుచులను జరుపుకోవడానికి మరియు శక్తివంతమైన ప్రపంచంతో నిమగ్నమవ్వడానికి ఒక వేదికను అందించాలనే మా నిబద్ధతను బలపరిచింది. కామిక్స్, గేమింగ్ మరియు వినోదం. హైదరాబాద్ కామిక్ కాన్ విజయం అభిమానుల సంఘం యొక్క స్థితిస్థాపకత మరియు స్ఫూర్తికి నిదర్శనం, మరియు మేము చెన్నై కామిక్ కాన్ యొక్క మా మొదటి ఎడిషన్ను సమీపిస్తున్నందున ఈ వేగాన్ని పెంచడానికి మేము ఎదురుచూస్తున్నాము. మారుతి సుజుకి ఎరీనా ప్రెజెంట్స్ హైదరాబాద్ కామిక్ కాన్, 2024 జనవరి 27 మరియు 28 తేదీల్లో హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరిగింది. చెన్నై కామిక్ కాన్ యొక్క మొదటి ఎడిషన్ 2024 ఫిబ్రవరి 17 మరియు 18 తేదీలలో జరుగుతుంది, ఆ తర్వాత ముంబై కామిక్ కాన్.

## నైపుణ్యాలను పెంపొందించుకోవాలి యువతకు ఉద్యోగాల కల్పన కోసం

# సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్ పాత్ర కీలకం





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) :యువత నైవుణ్యాలను పెంపొందించుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు తెలిపారు. యువతకు ఉ ద్యోగాల కల్పన కోసం 'సాఫ్ట్వేర్ ప్రోగ్రామర్' లెవల్-4 పాత్ర కీలకమన్నారు. సోమవారం గచ్చిబౌలీలోని ఇంజినీర్స్ ఇనిస్టిట్యూషన్ ఆటనామస్ ఆర్గాస్ అయినటువంటి ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నైవుణ్యాల అభివృద్ధి. ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ ద్వారా పీఎంకేవీవై కార్యక్రమం నిర్వహించబడుతోందని తెలిపారు. యువత సాంకేతిక విద్యను అభ్యసించి నైవుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా. శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మధ్య పరస్పర ఒప్పందం కుదిరిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఇనిస్టి ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ సీవీ టోమీ, టీమ్ సభ్యులు డాక్టర్ డాక్టర్ జీవీ ప్రవీణ్. డాక్టర్ కుమారస్వామీ. సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ వ్యవస్థాపకుడు. ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ ఇన్నెగంటీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా చేపడతాం



కాప్రా, మేజర్న్యూస్ : కాప్రా డివిజన్ డివిజన్ పరిధిలోని సిందూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీలలో అంతర్గత సిసి రోడ్లకు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రెడ్డి,కార్పొరేటర్ స్వర్ణ రాజ్ లు శంకుస్థాపన చేశారు .అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి రానున్న రోజుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్, పార్కులు, కమ్యూనిటీ హాల్ పెండింగ్లో ఉన్న పనులను చేపడతామని, ప్రజల ఫిర్యాదులపై అవసరమైన సమయంలో స్పందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

**ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు**



కందుకూరు, మేజర్న్యూస్ ( జనవరి 29): మండలంలో అనేక మంది నిరుపేదలు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి సూరజ్‌కుమార్‌కు సీపీఎం నాయకులు వినతపత్రం అందజేశారు. సోమవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తూ .. గతంలో ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, కబ్జా చూపింలేదన్నారు. కందుకూరు,నేదునూరు గ్రామాలలో పట్టాలు ఇచ్చిన కబ్జా స్థలం చూపించలేదన్నారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన పేదకులు ఎకరాకు 121 గజాల చొప్పున స్థలాలు ఇస్తామని చెప్పి పట్టా పత్రాలు ఇచ్చిన కబ్జా చూపలేదన్నారు. గత 10 సంవత్సరాల నుండి పేదలు ఇళ్ళ స్థలాల కోసం పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వాలలో చలనం లేదన్నారు. ఒకే కుటుంబంలో రెండు, మూడు కుంటుబాలు నివసిస్తూన్నాయని, ఇళ్ళు కట్టుకోవడం కోసం ఆర్థిక స్తోమత లేదని వారి బాధలు అర్థం చేసుకుని ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాంచందర్, నాయకులు బి.శ్రీనివాస్, సాయిలు, యాయ్య, జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగళ్ళ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్‌లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం.. ఫిర్యాదులు అందిన చర్యలు శూన్యం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ వీధి నెం.3లో పరిమితులు మించి నిర్మాణంపైన పెంట్ హౌస్ కొనసాగిస్తున్నారని అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అది జోనల్ ఆఫీస్ అధికారులు అనుమతులను ఇచ్చారని చెపుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. స్థానికులు మాత్రం ఏ అధికారి కూడా పైన నిర్మిస్తున్న పెంట్ హౌస్ నిర్మాణాన్ని చూడకుండా స్టేర్ కేస్ అని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని అంటున్నారు. బిల్డర్ పెంట్ హౌస్ నిర్మాణం కొనసాగిస్తున్నారని నిర్మాణదారుడు అధికారులతో కుమ్మక్కై నిర్మాణం కొనసాగిస్తున్నాడు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న పెంట్ హౌస్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.